# పూజ్యుడు ★

కథకుడు :
ఎస్. ఆర్. రావు.

ఆమె ముష్టిపిల్ల. యవ్వనపుష్పం. స్వీట్ సెవెన్‌టీన్ అప్పుడే ప్రవేశిస్తున్నాది.

ముష్టిపిల్లకన్న మన ముష్టిపిల్ల ఓ రెట్టు అధికంగా, అందంగా ఉందంటే అతిశయోక్తి కాదు.

"పట్టెడన్నం పెట్టండమ్మా"

మాటలలో సంగీతం- తేనెలొల్కుతున్నాది.

అతను ఆమెను చూశాడు. అందానికి ముగ్ధుడయ్యాడు. ఆతనిలో వాంఛ ప్రబలింది.

'ఏయ్! అమ్మా- ఇలారా'

ఆశాకిరణం ఆమెను ఆవరించింది. దీనదృక్కులతో అతని యెదుట నిలబడింది.

'ముష్టెత్తుకోకపోతే నౌఖరీ చేయకూడదూ'

'నౌఖరీలు దొరుతాయెక్కడ, బాబూ'

'మాయింట్లో పనిచెయ్యకూడదూ'

అంతకంటేనా! బాబూ.

*　　*　　*

చీపురు తీసుకొని గది తుడవడానికి పోయింది.

పంజరములో పిట్టబడింది.

తలుపులు మూయబడ్డాయి.

అతని వాలకం ఆమెకు బోధపడలేదు. పిడికచేతులు ఆ మృదుశరీరాన్ని తాకుతున్నాయి. ఆమెకు ఊపిరాడడం కష్టమయింది.

*　　*　　*

తలుపులు విడ్డాయి.

'ఇదుగో- ఈ బేడడబ్బులు- తీసుకుపో-'

*　　*　　*

ఆమెకళ్ళంట నీళ్ళుకార్తున్నయి. మాటలాడదలచింది. పెదవులంటుకుపోయినయి.

'కదలవేం?' భయంకరంగా అరచాడాయన.

'నాజీవితా....న్ని...'

ఏటా లెక్చర్. పళ్లు రాలగొడ్తాను.

భా—వ్య—మా.

పో- ముండా- బయటికి పో.

జుట్టుపట్టుకొని బయటకీడ్చాడు. ఆమె బిగ్గరగా యేడ్చింది. నలుగురూ గుమిగూడారు.

ముష్టిముండకదా అసి బేడ డబ్బులు పారేస్తే, పోకుండా, నౌఖరీ కావాలంటుంది. ఎంత పొగరుబోతుతనం? మీసాలుదువ్వుతూ తెలియజేశాడు.

అందరు ముష్టిపిల్లమీద బడ్డారు. నిజానిజాలు చర్చించటము మాపనికాదు అంది పాడులోకం. దీనిదృష్టిలో అతగాడు పూజ్యుడు. మహానుభావుడు.